ప్రజాశక్తి
మంగళవారం 26 నవంబర్ 2024 8 పేజీలు






ప్రకాశం బాపట్ల

అల్పపీడన ప్రభావంతో
వాతావరణంలో మార్పులు

తుపాను హెచ్చరికలతో
రైతాంగంలో గుబులు



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్ప పీడనం వాయుగుండంగా మారిందని, 30 కి.మీ.ల వేగంతో కదులుతోందని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న 24 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. దీని ప్రభావంతో మంగళవారం నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమ అంతటా వర్షాలు పడను న్నాయి. అల్పపీడనం ప్రభావంతో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమపై ఎక్కువ తుపాను ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. మంగళవారం నుంచి సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, బుధవారం నుంచి శనివారం వరకు కోస్తా జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలకు అవకాశ ముందని తుపాను హెచ్చరికల కేంద్రం అధి కారులు సూచించారు. అల్పపీడన ప్రభావం తో వాతావరణంలో వచ్చిన మార్పుల కారణం గా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఆకాశం దట్ట మైన మేఘాలతో నిండి ఉంది. చలి పెరి గింది. పొలాలంతటా మంచు పరిచినట్లు ఉంది. ఇలాంటి వాతావరణం కారణంగా పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు చెబుతున్నారు. వాయుగుండం ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశం ▶ 2లో

మళ్లీ రాజకీయ దుమారం

- సెకీ ఒప్పందం విషయంలో బాలినేనిపై వైసిపి ఆరోపణలు
- హైదరాబాద్ మాజీ మంత్రి ప్రతిదాడి



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి బాలినేనికి, వైసిపి నేతలకు మధ్య రాజకీయ దుమారం రేగుతోంది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకి) రాష్ట్ర డిస్కమ్‌ల మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందం అనుమతులపై ఈ దుమారం రేగుతోంది. అర్ధరాత్రి నిద్ర లేపి సెకీ ఫైలుపై సంతకం పెట్టమన్నారని, తాను పెట్టకుండా మంత్రివర్గ సమావేశానికి పంపానని అప్పటి విద్యుత్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన వ్యవహారాలను బాలినేని తాజాగా ప్రస్తావిం చారు. అదానీ కంపెనీల నుంచి ఈ ఒప్పందాల్లో భాగంగా ముడుపులు అందాయని అమెరికా కోర్టుల్లో న్యాయశాఖ అభియోగాలు మోపింది. దీంతో రాష్ట్రంలో ఈ వ్యవహారం నాలుగు రోజులుగా పెద్ద చర్చగా మారింది. కూటమి ప్రభుత్వ పెద్దలు అదానీపై మౌనం దాల్చారు. రాజకీయంగా దీన్ని మైలేజీ కోసం వినియోగించుకునేందుకు బాణం మాజీ సిఎం జగన్ వైపు తిప్పారు. వాస్తవానికి అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు అందాయంటే సిఎం జగన్‌పైనే చర్చ సాగుతోంది. అయితే ఇటీవలే వైసిపి నుంచి జనసేనలో చేరిన అప్పటి విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న వైఎస్ బంధువు బాలినేని శ్రీనివాస రెడ్డిని కూటమి పెద్దలు వ్యూహాత్మ కంగానే వినియోగించుకుంటున్నారనే చర్చ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయన హఠాత్తుగా తనను అర్ధరాత్రి నిద్రలేపి సెకీ ఒప్పందం ఫైలుపై సం తకం పెట్టమంటే పెట్టలేదని వ్యాఖ్యా నించారు. ఒక వేళ సంతకం పెడితే తన పరిస్థితి ఎలా ఉండేదోనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు వెనుక కూటమి పెద్దలున్నారని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. వైసిపి ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆదివారం నాడు జిల్లాకు వచ్చారు. మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి బాలినేనిపై ఫైర్ అయ్యారు. రాజకీయంగా ఎదిగేందుకు, ఎమ్మెల్సీ వంటి పదవుల కోసం దిగజారతావా? అని ప్రశ్నించారు. 'అప్పట్లో జరిగిన ఒప్పందం ప్రజలకు ఎంతో మేలు చేసేదిగా ఉంటే దాని గురించి మంచిగా చెప్పకపోగా సంతకం పెట్టలేదని చెబుతావా? ▶ 2లో

దండం పెడతాం..జీతాలిప్పించండి..
ఎంపిడిఒకు పారిశుధ్య కార్మికుల వేడుకోలు..



ఎంపిడిఒకు దండం పెట్టి.. వేడుకుంటున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-తర్లుపాడు

'దండం పెడతాం సారూ.. జీతాలు చెల్లించండి..' అంటూ పారిశ ధ్య కార్మికులు ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్‌కు మొరపెట్టుకున్నారు. 18 నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ భారమైందని, ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటున్నామం టూ ఆవేదన వ్యక్తం చేశారు. 'కాళ్ల పట్టుకుంటాం.. కనికరించం దయ్యా..' అంటూ వేడుకు న్నారు. సోమవారం మండల సమావేశం జరుగుతుందని తెలుసుకొని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి వారి గోడు వెళ్లబోసుకున్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్

ఉపాధ్యాయులను కుదించే
జీవో 117ను రద్దు చేయాలి

- 12వ పిఆర్‌సి కమిటీని వేయాలి
- యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్
- జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు విజయవంతం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉపాధ్యాయులను కుదించే జీవో నెంబర్ 11ను తక్షణమే రద్దు చేసి విలీనమైన 3, 4 తరగులను ప్రాథమిక పాఠశాలలకు తిరిగి పంపాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ చేశారు. ప్రకాశం జిల్లా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు ఒంగోలు నగరంలోని టిటిడి కళ్యాణమండపంలో సోమ వారం రెండవ రోజు ప్రతినిధుల సభ జరి గింది. ఈ సందర్భంగా కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే మంజూరు చేయాలని, 12వ పిఆర్‌సి కమిటీని వేసి వెంటనే అమలు ▶ 2లో

రహదారుల మరమ్మతుల కోసం..
రూ.17.23 కోట్లు విడుదల

జిల్లాలో 337 కి.మీ.ల మేర
రోడ్డుకు మరమ్మతులు



అధ్వానంగా ఉన్న పర్చూరు-గుంటూరు పాత మద్రాసు రోడ్డు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో అధ్వానంగా ఉన్న రహ దారుల మరమ్మతు పనులు జరుగు తున్నాయి. గడిచిన ఐదేళ్ల కాలంలో రహ దారుల గురించి పట్టించుకోని కారణంగా రోడ్లన్నీ గుంతలతో ఉండిపోయాయి. అడుగడుగునా గుంతల కారణంగా కొద్దిదూరం ప్రయాణాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గుంతలు లేని రహదారులపై ప్రజలు సాఫీగా ప్రయాణం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గుంతల రహిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ముందుగా రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి ఈ తరువాత ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో (పీపీపీ) రాష్ట్ర రహదారులను నిర్మించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ మేరకు జిల్లాలో 337 కి.మీ పొడవైన రహదారుల మరమ్మతుల కోసం 67 పనులను గుర్తించి, ఇందుకోసం రూ.17.23 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. బాపట్ల నియోజకవర్గ పరిధిలో 54.69 కిలోమీటర్ల మేర రహదారి మరమ్మత్తుల కోసం 11 పనులను గుర్తిం చారు. వీటి మరమ్మతుల కోసం రూ.3.24 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రేపల్లె నియోజకవర్గ పరిధిలో 53.23 కి.మీ మేర 12 పనుల కోసం రూ.3.32 కోట్లు, వేమూరు నియోజకవర్గంలో 68.62 కి.మీ మేర 13 పనుల కోసం రూ.2.77 కోట్లు, పర్చూరు నియోజకవర్గంలో ఐదు పనుల కోసం రూ.కోటి, అద్దంకి నియో జకవర్గంలో 142.50 కి.మీ. మేర 24 పనుల కోసం రూ.5.95 కోట్లు, చీరాల నియోజకవర్గ పరిధిలో ఒక్క పని కోసం రూ.5 లక్షల నిధులు మంజూర య్యాయి. జిల్లాలో అత్యధికంగా అద్దంకి నియోజకవర్గానికి నిధులు రాగా చీరా లకు అతి తక్కువ నిధులు వచ్చాయి. జిల్లాకు మంజూరయిన ఈ నిధులతో చీరాల-బాపట్ల-గుంటూరు రహదారి, బాపట్ల-పర్చూ రు రహదారి, జె పంగులూరు-నిడమానూరు రహదారి, ఇంకొల్లు-సంతరావూరు, మేదర మెట్ల -రావినూతల, పిట్టలవానిపాలెం-నిజాంపట్నం, రేపల్లె-నిజాంపట్నం తదితర రహదారుల మరమ్మతులు జరగనున్నాయి. ఇప్పటికే కొన్ని టెండర్లు పూర్తయ్యి.. పనులు ప్రారంభించగా మరికొన్ని ▶ 2లో

● విద్యార్థినులకు బెడ్‌షీట్లు పంపిణీ



ఒంగోలు నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం-2, 3లను కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సోమవారం సందర్శించారు. 329 మంది విద్యార్థినులకు రూ.4,53,484 విలువ గల కార్పెట్స్, బెడ్ షీట్స్‌ను పంపిణీ చేశారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

ఉపాధ్యాయులను కుదించే జీవో 117ను రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినా నిత్యావసర వస్తువుల సూచీకి సమాంతరంగా పిఆర్‌సి ప్రకటించి ఉపాధ్యాయ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలన్నారు. పి ఆర్ సి రిపోర్ట్ ఆలస్యమైతే ప్రభుత్వం 29 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలకు సంబంధించి ఒకటి నుంచి ఐదు తరగతులు నిర్వహించాలని ప్రతి గ్రామానికి ఒక మోడల్ స్కూల్ ఆ పాఠశాలలో ఐదు పోస్టులు కంపల్సరిగానే ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులు యుటిఎఫ్ కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా తల్లిదండ్రులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేయాలని స్వర్ణోత్సవ మహాసభలో ప్రకటించారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఉన్నత పాఠశాలలో ఉదయం 9 నుంచి 5 వరకు ఉన్న సమయాలకు సంబంధించి ఉపాధ్యాయులే విద్యార్థులకు ఎంత టైం విద్యా బోధన చేస్తే బాగుంటుందో శాస్త్రీయంగా ఒక రిపోర్ట్ తయారుచేయాలని కోరారు. అనంతరం కార్యదర్శి రిపోర్టు, ఆర్థిక రిపోర్టు, కుటుంబం సంక్షేమ నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ నివేదికలపై మండలాల వారీగా చర్చించి భవిష్యత్ ఉద్యమాన్ని ఏ విధంగా ఉండాలో ఉపాధ్యాయులు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేవిధంగా యుటిఎఫ్ కార్యకర్తలు అందరూ పనిచేసి విద్యార్థులకు నాణ్యమైనటువంటి విద్యను బోధించాలని సూచించారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా విధానం మెరుగుపడే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిగా పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు ఉద్యమం ఆవశ్యకతను, యుటిఎఫ్ ఆఫీస్ సాధించిన విజయాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. దాచూరి రామిరెడ్డి వంటి ఎంతో మంది త్యాగధనులు వారి జీవితాలను త్యాగం చేసి యుటిఎఫ్ అనే బలమైన ఉద్యమం నిర్మించారన్నారు. ఈ ఉద్యమాన్ని బలోపేతం చేసే విధంగా మనందరం చైతన్యంతో మెలగాలని ఉద్యమంలోకి ప్రతి ఒక్క ఉపాధ్యాయుని భాగస్వామ్యం చేయాలని, ఉద్యమానికి సమాజం నుంచి మద్దతు ఇచ్చే విధంగా పని విధానం ఉండాలని తెలియజేశారు. ఈ మహాసభకు 40 మండలాల కౌన్సిలర్స్ అందరూ హాజరై ఈ మహాసభను విజయవంతం చేశారు.

రహదారుల మరమ్మతుల కోసం రూ.17.23 కోట్లు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

పనులు మొదలుపెట్టాల్సి ఉంది.

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో..

జిల్లాల్లో ఉన్న జాతీయ రహదారులు బాగానే ఉన్నప్పటికీ ఆర్అండ్‌బి రహదారులు అధ్వానంగా ఉంటున్నాయి. సహజంగా వర్షాకాలంలో పడే గుంతలను పూడ్చి తక్షణమే మరమ్మతులు చేసే పరిస్థితి నిధుల కొరత కారణంగా ఉండటం లేదు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం జాతీయ రహదారుల విధానం లాగే రాష్ట్ర రహదారుల నిర్మాణాల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో (పీపీపీ) రహదార్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తోంది. ముందుగా రాష్ట్రంలోని 18 రోడ్లను ఈ పీపీపీ విధానంలో నిర్మించి టోల్‌గేట్లు పెట్టి వాహనదారుల నుంచి టోల్ పన్నుల అంశాన్ని ముందుకు తెచ్చింది. ఈ ప్రతిపాదనల ప్రకారం బాపట్ల జిల్లాలో పీపీపీ విధానంలో 41.44 కి.మీ మేర ఉన్న పర్చూరు- గుంటూరు పాత మద్రాసు రోడ్డు, 51.24 కి.మీ మేర ఉన్న బాపట్ల-గుంటూరు రహదారి, ప్రకాశం జిల్లాలో 113.25 కి.మీ మేర ఉన్న ఒంగోలు-బేస్తవారిపేట రహదారులను ఎంపిక చేశారు. రెండో విడతలో బాపట్ల జిల్లాలో 54.53 కి.మీ మేర ఉన్న పర్చూరు-జాగర్లమూడి- పురిమెట్ల రాష్ట్ర రహదారి, 40.15 కి.మీ.ల మేర ఉన్న అద్దంకి- సంతమాగులూరు రహదారి, ప్రకాశం జిల్లాలో 56.14 కి.మీ.ల మేర పొదిలి - వినుకొండ రహదారి, 64.4 కి.మీ.ల మేర పొదిలి- టంగుటూరు రహదార్లను ఎంపిక చేశారు. బాపట్ల-గుంటూరు రాష్ట్రీయ రహదారిని జాతీయ రహదారిగా మార్చడానికి ప్రతిపాదనలు చేస్తున్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రహదార్ల నిర్మాణాలు జరిపి టోల్‌గేట్ల ద్వారా పన్నుల వసూలు విషయంలో భిన్నాభిప్రాయాలు వస్తున్న నేపథ్యంలో ముందుగా కొన్ని రహదారుల నిర్మాణాలు పీపీపీ పద్ధతిలో చేపట్టి ప్రజల నుంచి వచ్చే స్పందనను బట్టి మరికొన్ని రహదార్ల నిర్మాణాలు చేపట్టాలన్న నిర్ణయానికి రాష్ట్రప్రభుత్వ పెద్దలు వచ్చినట్లు తెలుస్తోంది.

అల్పపీడన ప్రభావంతో వాతావరణంలోనూ మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

ఉందన్న హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్‌లో సీజన్‌లో సాగు చేసిన వరి పైరు కోతకు వచ్చి ఉంది. కొన్ని చోట్ల రైతులు కోతలు మొదలుపెట్టారు. భారీవర్షాలు కురిస్తే చేతికి పంట అందే దశలో ఉన్న వరి పైరుకు తీవ్రనష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రైతుల్లో ఉంది. ఆరుతడి పంటగా మినుము సాగులో ఉంది. మెట్ట ప్రాంతాల్లో పత్తి, మిరప, పొగాకు పంటలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రబీ సీజన్ సాగు చేసిన వరి ఇతర పంటలు రోజులు, మొలక మొక్క దశలో ఉన్నాయి. ఈ తరుణంలో భారీ వర్షాలు కురిస్తే తాము నష్టపోవడం ఖాయమని రైతులు చెబుతున్నారు.

మళ్లీ రాజకీయ దుమారం

(మొదటిపేజీ తరువాయి)

ఎవర్ని మెప్పించేందుకు ఇలా మాట్లాడుతున్నావు.?' అంటూ బాలినేనిపై చెవిరెడ్డి ధ్వజమెత్తారు. రెండు సార్లు సెకీ లెటర్‌పై బాలినేని సంతకం పెట్టారన్నారు. కేంద్రం నుంచి వచ్చినపుడు ఇన్ ప్రిన్స్‌పల్‌గా ఒక సారి సంతకం చేశారని, నెలరోజుల తర్వాత మళ్లీ కేబినెట్‌కు వచ్చినప్పుడు లెటర్‌పై విద్యుత్ శాఖామంత్రిగా ఉన్న బాలినేని సంతకం పెట్టారని గుర్తుచేశారు. చెవిరెడ్డి ఆరోపణలకు బాలినేని తిరిగి హైదరాబాద్ నుంచే ఎదురుదాడి చేశారు. తనను విమర్శించే స్థాయి చోటా మోటా నేతలకు లేదన్నారు. పదవుల కోసం దిగజారే స్థాయి తనకు లేదన్నారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ తాను వైసిపిలో నష్టపోయానన్నారు. ఒకవేళ సంతకాలు కూడా డిజిటల్ పరంగా ఏమైనా చేశారా? అనే సందేహం కూడా కలుగుతోందన్నారు. ఇలా బాలినేనికీ, వైసిపి ముఖ్యనేతలకూ మధ్య రాజకీయ దుమారం రేగింది. ఈ పరిణామాలను కూటమి నేతలు మౌనంగా గమనిస్తున్నారు. మొన్నటి వరకూ ఎమ్మెల్యే దామచర్లకూ, మాజీ మంత్రి బాలినేనికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నడిచింది. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఇద్దరి మధ్య రాజకీయంగా నిశ్శబ్దం నెలకొంది. ఇద్దరూ మౌనంగానే ఉన్నారు. ఇప్పుడు బాలినేనిపై వైసిపి విమర్శల దాడి మొదలుపెట్టింది. జగన్‌పై అసంతృప్తితో ఉన్న ఆయన ఇప్పుడు కూటమిలో ఉన్నందున ఈ వ్యాఖ్యలు దుమారం రేగుతున్నాయి. ఓ వర్గం మీడియా ఆయనకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇక వైసిపి కూడా మౌనంగా ఉంటే నష్టం జరుగుతుందని భావించింది. చెవిరెడ్డి జిల్లాకు వచ్చారు. జిల్లా నేతలతో కలిసి ఆయన బాలినేనిపై ధ్వజమెత్తారు. ఇప్పుడు బాలినేని వర్సెస్ వైసిపి మధ్య రాజకీయ దుమారం రేగుతోంది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No : 247/2013

పారా జగదీష్ బాబు మరియు ఇతరులు... వాదులు

వర్సెస్

రావూరి హనుమంతరావు (డైడ్) ... ప్రతివాదులు

To

D3) రావూరి సుబ్బానాయుడు,
S/o (లేట్)హనుమంతరావు,
జమ్మలపాలెం గ్రామం, టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.

ప్రకటన

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపించినను నోటీసులు జారీ కాబడి యుండలేదు కాన శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగాతేదీ 06-12-2024న వాయిదా అయివున్నది కావున ఆరోజు ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టు ఎదుట మీరు స్వయంగా గాని , వకీలు ద్వారా గాని హాజరు కావలసిందిగా తెలియ జేయడమైనది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చుండూరి వెంకట్రావు
మోరుబోయిన కోటయ్య
పసుపులేటి గోపాలరావు
పేర్ల మల్లిఖర్జునరావు
వాదుల తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 67/2023

Between

చందరాల రోశమ్మ అలియాస్ రిషిమ్మ
.....పిటీషనర్ / వాది

ఎదిరి

తుమ్మల వెంకయ్య ... రెస్పాండెంటు / ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతి వాది అయిన మీరు పై కోర్టు నుండి అనేక మార్లు నోటీసులు పంపిననూ మీకు ముట్టక/ మీరు తీపుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసుల నిమిత్తం శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది. 29-11-2024 ఉదయం 10:30 గం॥ లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మా తరఫు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మీ యొక్క వాదనలు, ఆక్షేపణలను తెలుపుకో గలరు. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

వాయిదా ది. 29-11-2024

ఇట్లు
దాసరి చిట్టిబాబు,
వాది తరపున న్యాయవాది, అద్దంకి.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో

HMOP 215/ 2024

Between :

అనుమంచి వెంకట శ్రీవత్స ...పిటీషినర్

అండ్

అనుమంచి @ పోలవరం వెంకట సాయి సుధా లక్ష్మి
...రెస్పాండెంట్

To

అనుమంచి @ పోలవరం వెంకట సాయి సుధా లక్ష్మి
w/o అనుమంచి వెంకట శ్రీవత్స D/o పోలవరం
సూర్యనారాయణ, R/o House No. 7-8-24A,
మంగమూరు రోడ్డు, ఒంగోలు, ప్రకాశంజిల్లా.

పై నంబర్ పిటిషన్ లో పిటిషనర్ విడాకులు కొరకు పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో కోర్టు ద్వారా రెస్పాండెంట్ అయినా మీకు ఎన్నిసార్లు నోటీసు పంపించిననూ ముట్టనందున శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం సబ్సిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరు పబ్లికేషన్ నిమిత్తం 19-12-2024 వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ.గ:10-30 ని॥ లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల ఎక్స్‌పార్టీ చేసి మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 19-12-2024

ఇట్లు
పంగులూరి అంజనేయులు చౌదరి,
అద్వకేట్, నరసరావుపేట,

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 334/2023

సిహెచ్ రాధమ్మ వగైరాలు ..వాదులు

వర్సస్

గురుశెట్టి శ్రీనివాసరావు వగైరాలు ..ప్రతివాదులు

To,

4,5వ ప్రతివాదుల చిరునామా

డి4)గురుశెట్టి క్రాంతి కుమార్
తండ్రి లేట్ రాజేంద్ర ప్రసాద్,
హిందూ, వయస్సు 29 సంవత్సరాలు,
వ్యవసాయం,డోర్ నెం 1-112ఎ,
అర్బన్ కాలనీ, కంభం గ్రామం
మరియు మండలం, ప్రకాశం జిల్లా.
డి5)గురుశెట్టి రవి కుమార్
తండ్రి లేట్ రాజేంద్ర ప్రసాద్,
హిందూ, వయస్సు 27 సంవత్సరాలు,
వ్యవసాయం,డోర్ నెం 1-112ఎ,
అర్బన్ కాలనీ, కంభం గ్రామం
మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాదులు మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 06-12-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-11-2024 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాదుల తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 37/2023

కట్టా లక్ష్మి ..వాది

వర్సస్

పోలా పెద్ద ఆంజనేయులు
అలియాస్ ఆంజనేయులు వగైరాలు ..ప్రతివాదులు

To,

3వ ప్రతివాది చిరునామా

పోలా అచ్చమ్మ భర్త లేట్ చిన్న ఖాదరయ్య,
వయస్సు 55 సంవత్సరాలు, హిందూ,
ఎస్టి ఏరుకుల కులం, వ్యవసాయం,
స్థానిక నివాసం: గిద్దలూరు గ్రామం,
ప్రస్తుత నివాసం: ఆకవీడు గ్రామం,
రాచెర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ : 19-12-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 15-11-2024 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కం ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

FC OP No : 170/2024

మందా నేహాంజలి .... పిటీషనర్

వర్సెస్

మందా నవీన్ ....రెస్పాండెంట్

To

మందా నవీన్, S/o మాధవరావు
R/o మూలగుంటపాడు గ్రామం, పెద్ద కొత్తపల్లి
(పోస్టు) మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ ఎఫ్.సి.ఓ.పి నందు పీటీషనర్ విడాకుల నిమిత్తం దాఖలు చేయగా గౌరవ కోర్టు వారు మీ నోటిసు నిమిత్తం తేదీ 18-12-2024కి వాయిదా వేసివున్నారు సదరు విషయంలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల పై తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరుపడి మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేనిచో మీ పరోక్షంలో విచారించి తీర్మానించదరని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీమతి నేలటూరి ధనలక్ష్మి
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్ : **9490175886**

మహారాజశ్రీ ఫ్యామిలీ కం 8 వ ఆదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు

F.C.O.P.NO.69/2024

దారా జయమ్మ ..... పిటిషనరు

వర్సెస్

దారా శ్రీను ....రెస్పాండెంట్

To

దారా శ్రీను, S/o దారా పుల్లమ్మ
వెలుగు వారి పాలెం,బొద్దికూర పాడు పోస్టు,
తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ ఎఫ్.సి.ఓ.పి నందు పిటిషనరు విడాకుల నిమిత్తం దాఖలు చేయగా గౌరవ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ 09-12-2024 కు వాయిదా వేసి యున్నారు సదరు విషయంలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని హాజరపడి మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 09-12-2024

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
తెలగతోటి జ్యోతి
అద్వకేట్,
వి.ఐ.పి రోడ్డు,ఒంగోలు
సెల్ : **9703979100**

జనరల్ నోటీసు

మహారాజ శ్రీ ఒంగోలు 1వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జివారి కోర్టులో

E.P. No.51/2013

O.S.No.206/2011

ఏలూరి సుబ్బారావు ......DHR

V/s

అయినాబత్తిన కృష్ణయ్య (died) మరియు ఇతరులు
...JDRs

To.

2వ JDR) అయినాబత్తిన చంద్రశేఖర్,
తండ్రి. (లేట్)కృష్ణయ్య, Ex. CRPF Constable,
పెళ్ళూరు గ్రామం, ఓంగోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నంబరు EP పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 03-12-2024 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అద్వకేటు ద్వారా గాని హాజరై నీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన EP మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 21-11-2024. ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
అద్వకేట్, ఒంగోలు.

అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, జిల్లా రెవెన్యు అధికారి బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వరరావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆ అర్జీలను స్వతరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 266 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ బి. చిరంజీవి, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పీడీ టి. వసుంధర, డ్వామా పీడీ కె.జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ కె.మాధురి, మెప్మా పీడీ టి.రవి కుమార్, డిపిఒ జి. వెంకట నాయుడు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.బేబి రాణి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, మైన్స్ డిడి రాజశేఖర్, సోషల్ వెల్ఫేర్ డిడి ఎం.లక్ష్మా నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

వికలాంగుల కోసం..

ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

వికలాంగుల కోసం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్. అమీర్ హంజా కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమీర్ హంజా మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే పజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఇవ్వడానికి సాధారణ ప్రజలతో పాటు వికలాంగులు కూడా వస్తున్నట్లు తెలిపారు. అందరితో కలిసి అర్జీలు ఇచ్చేందుకు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వికలాంగుల కోసం ప్రతి నెలా ఒక రోజు కేటాయించి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని కోరారు. బాపట్ల జిల్లాలో వికలాంగుల సమస్యలను గుర్తించిన అక్కడి కలెక్టర్ వికలాంగుల కోసం ప్రతినెలా మూడో శుక్రవారం ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో మాదిరిగానే ప్రకాశం జిల్లాలోనే ప్రతి నెలలో ఓ రోజు ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ పాటికే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వికలాంగులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌కు అర్జీ అందజేసిన మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, రాజా తదిరులు ఉన్నారు.

అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల

పురపాలక సంఘంలో అవినీతి, అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. బాపట్ల మున్సిపాలిటీ అభివద్ధిపై స్థానిక మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు జవాబుదారీతనం, బాధ్యతతో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజల సంతప్తిని మరింత పెంచేలా చూడాలన్నారు. కష్టపడి పని చేయండి, మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. చట్టబద్ధంగా పన్నులు చెల్లించడానికి వచ్చే పౌరుల నుంచి నగదు వసూలు చేయడం దుర్మార్గమైన చర్య అని అసహనం వ్యక్తం చేశారు. సిబ్బందిపై ఆరోపణలు వస్తున్నాయని, ఉద్యోగులు పద్ధతి మార్చుకోకపోతే ఇంటికి వెళ్లడం తప్పదన్నారు. అభివద్ధి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. నిధులు లేకపోతే ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. లేదంటే నిధులు తెప్పించేందుకు కలెక్టర్‌కు వివరించాలన్నారు.

పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి రెండో చెరువు ఏర్పాటు చేయాలన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉందన్నారు. అమత్ పథకం కింద ట్యాంక్ ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలన్నారు.ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించేలా పార్కులు అభివద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికీ మనుగడలోఉన్న పార్కులు అభివద్ధి, నూతన పార్కుల ఏర్పాటుపై ప్రణాళిక రూపొందించాలన్నారు.



మాట్లాడుతున్న బాపట్ల కలెక్టర్ వెంకట మురళి

స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రజల అవసరాలకు తగినట్టుగా సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. మురుగునీటి కాలువల్లో పూడిక తీత లేక, ఎక్కడబడితే అక్కడ చెత్త ఉండడంతో పట్టణంలో దుర్గంధం వెదజల్లుతున్నన్నారు. ప్రతిరోజు 65 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందన్నారు. చెత్త నుంచి సంపద సష్టించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సంబంధిత ఏజెన్సీలు నిబంధనల పాటించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రజలకు మంచి సేవలతో మేలు చేయాలనే దక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి అధికారులు నిబద్ధతతో తమ విధులు నిర్వహించాలన్నారు. అనంరతం విభాగాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-మద్దిపాడు

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మండల పరిధిలోని ఇనమనమెళ్ళూరు సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా స్థానికులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహాశీల్దారు సుజన్ కుమార్ ఆదేశాల మేరకు ఇసుక ట్రాక్టర్లను పోలీసు స్టేషన్‌కు తరలించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి- పొన్నలూరు

మద్యం బెల్ట్ దుకాణంపై దాడులు నిర్వహించి ఓ వ్యక్తికి అరెస్టు చేసి అతని వద్ద నుంచి 26 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అనూక్ తెలిపారు. మండల పరిధిలోని ముళ్లమూరి వారిపాలెంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మద్యం బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 26 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

27న మండల సమావేశం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఈనెల 27న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రామాంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని ఎంపిటిసిలు, సర్పంచులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని సామాజిక సేవాకార్యకర్త టి. శామ్యూల్ తెలిపారు 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్ఫూర్తిని, సమాజానికి భారత రాజ్యాంగం పట్ల గౌరవం తెలియజేసేవిధంగా 75 ఆకతిలో విద్యార్థులు కూర్చుని అంబేద్కర్ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ హజరత్తయ్య

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని శింగరాయకొండ సిఐ హజరత్తయ్య తెలిపారు. స్థానిక పిఎన్‌సిఎ విద్యా సంస్థల్లో సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన పెంచుకొని ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మత్తుమందు, గంజాయిపై ఉక్కు పాదం మోపినట్లు తెలిపారు. ఎవరైనా వాటి జోలికి వెళ్లితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు మత్తుపదార్థాలు, గంజాయికి దూరంగా ఉండాలాన్నరు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.మహేంద్ర, కళాశాల ప్రిన్సిపల్ డి.నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగ వివక్షను వ్యతిరేకించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

లింగ వివక్షను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జాతీయస్థాయి జెండర్ ప్రచారం కోసం రూపొందించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాలలో రక్షణ కల్పించాలన్నాఉ. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 23 వరకూ లింగ వివక్షకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు కార్యక్ర మంలో పాల్గొని జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పద్మ, బి.శ్రీనివాసులు, జిల్లా సమైక్య ఆఫీస్ బేరర్లు, ఏసీలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ఒంగోలు కలెక్టరేట్ : యునిసెఫ్ భాగస్వామ్యంతో సెర్ఫ్ ఆదేశాల ప్రకారం నాయి చేతన్ 3.0, జండర్ క్యాంపెయిన్ లాంచింగ్ ప్రోగ్రాంలో భాగంగా జెండర్ పోస్టర్‌ను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురుషులు, స్త్రీ లతో వేరువేరుగా ప్రతిజ్ఞ చేయించారు.



ఒంగోలులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

అనంతరం జిల్లా సమాఖ్య ఇసి సభ్యులు ర్యాలీ నిర్వహించారు. వర్చువల్ లాంచింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ బి. చిరంజీవి, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పీడీ టి. వసుంధర, డ్వామా పీడీ కె.జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ కె.మాధురి, మెప్మా పీడీ టి.రవి కుమార్, డిపిఒ జి. వెంకట నాయుడు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.బేబి రాణి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, మైన్స్ డీడీ రాజశేఖర్, సోషల్ వెల్ఫేర్ డీడీ ఎం.లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

వరికి గిట్టుబాటు ధర కల్పించాలి

సిపిఎం మండల మహాసభలో జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం 3వ మహాసభ గోళ్ల నాగరాజు, కె రామస్వామి అధ్యక్షతన కామ్రేడ్ లాజర్ ప్రాంగణంలో కామ్రేడ్ నిమ్మగడ్డ రామ స్వామి నగర్‌లో సోమవారం నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను పెసరలంక మాజీ సర్పంచ్ బోరుగడ్డ సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడారు. వరి కోతల సమయంలో వాతావరణం అనుకూలంగా లేదు కాబట్టి తేమతో సంబంధం లేకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, పచ్చి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రోడ్లు మరమ్మతులకు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు


కామ్రేడ్ లాజర్, రామస్వామికి నివాళులర్పిస్తున్న నాయకులు

చేయాలని కోరారు. పాఠశాల పిల్లలకు తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని లంక గ్రామాల పొలాలకు పట్టాలు ఇవ్వాలని, లంక గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పర్చడం కోసం నిధులు కేటాయించాలని, మండలంలోని దళిత వాడలకు స్మశాన స్థలాలు కేటాయించాలని, గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో కనీస వసతులు కల్పించాలని, స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్కానింగ్, ఎక్స్‌రే ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. ఈ మహాసభలో సిపిఎం నూతన కమిటీ కార్యదర్శిగా జి సుధాకర్, సభ్యులుగా పప్పుల మనోజ్ కుమార్, మురుగుడు సత్యనారాయణ, గోళ్ల నాగరాజు, కె రామస్వామి, దీపాల సత్యనారాయణ ఎన్నికయ్యారు. మహాసభల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ పాల్గొన్నారు.


కార్యదర్శి జి సుధాకర్


ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఆనందబాబు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వేమూరు

రైతుకు అండగా, భరోసాగా ఉండాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమని ఎంఎల్ఎ ఆనందబాబు అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు నుండి నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు సద్వినియోగావం చేసుకోవాలని సూచించారు. మండలంలోని జంపని గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.


రేపల్లె : అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ రామకృష్ణ స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, ఆర్డిఓ రామలక్ష్మి, ఎడిఎ ఆర్ విజయబాబు, విఎఎలు, సివిల్ సప్లై టెక్నికల్ అసిస్టెంట్లు, రైస్ మిల్లు యజమానులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి ఎం ఆంజనేయులు

అదానీని అరెస్టు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - మేదరమెట్ల

దేశంలో పెద్ద కుంభకోణస్తుడైన, ప్రధాన మంత్రి మోడీకి అనుచరుడైన అధానీని అరెస్టు చేయాలని రావినూతల పంచాయతీ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ కర్మాగాల్లో తయారయ్యే విద్యుత్తు కాకుండా ప్రవేటు వ్యక్తియిన అధాని వద్ద విద్యుత్తు కొనడానికి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం దుర్మార్గమని అన్నారు. దీంతో యూనిట్ 36 పైసలు పెంచడం, యూజర్చార్జీలు పెంచడం, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వంటివి పేదలపై అధిక భారాన్ని మోపడమే అన్నారు. కార్యక్రమంలో బొంత దశరథ, వై రవీంద్రబాబు, డి మాణిక్యరావు, ఎన్ సుబ్బారావు, ఎం సత్యమూర్తి, ఎం పెదసుబ్బారావు పాల్గొన్నారు.


నూతన భవనం ప్రారంభిస్తున్న చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి

చైతన్య గోదావరి బ్యాంకు నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఖాతాదారుల సేవలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ముందు ఉంటుందని బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి అన్నారు. చెరుకుపల్లిలో బ్యాంకు శాఖను నూతన భవనానికి తరలించారు. నూతన భవన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. రూ.18 కోట్ల డిపాజిట్లు ఉండగా, రూ.50 కోట్ల రుణాలు మంజూరు చేసి ఖాతాదారుల ఆర్థిక అభివృద్ధికి సహకరించినట్లు తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం బ్యాంకు పూర్తిగా డిజిటలైజేషన్ చేసి మొబైల్ బ్యాంకింగ్, అన్ని రకాలైన ఆన్లైన్ సేవలను అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు, డాక్యుమెంట్ రైటర్ రావూరి ఆంజనేయులు, ఎంఆర్‌కె మూర్తి, దివి రాంబాబు, బ్రాంచ్ మేనేజర్ కృష్ణారావు పాల్గొన్నారు.

పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల

సిపిఎం కొరిసపాడు మండల 3వ మహాసభ రావినూతలలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని మహాసభలో తీర్మానించారు. రూ.1.70కోట్లతో 2008 డిసెంబర్‌లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రారంభించారని, 2010 డిసెంబర్‌కు పూర్తి చేసే విధంగా పనులు ప్రారంభించి ఇప్పటికీ 65శాతం మాత్రమే పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసి ప్రాజెక్టును వినియోగంలోకి తెస్తే సాగు, తాగునీటి కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. ప్రసంగులపాడులోని చెరువును పంచాయితీకి అప్పగించాలని తీర్మానం చేశారు. మహాసభ పరిశీలకులు, సిపిఎం కమిటీ సభ్యులు ఎన్ బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు పార్టీలు కలసి పరిపాలన దుర్భరంగా చేశాయని ఆరోపించారు.


మహాసభలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

సిపిఎం మండల కార్యదర్శి ఎం ఆంజనేయులు మూడేళ్ల నివేదిక ప్రవేశపెట్టారు. సభకు సేవ కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శిగా ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఆయనతో పాటు వై రవీంద్రబాబు, ఎం వైకుంఠం, ఎస్ కోటేశ్వరరావు, కె పోతురాజు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

యుటిఎఫ్ నేతలకు అభినందన

ప్రజాశక్తి - ఇంకొల్లు

యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ సభల్లో రాష్ట్ర కౌన్సిలర్ భవనం శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శిగా రావి పద్మావతి ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా భవనం శ్రీనివాసరెడ్డి స్వగ్రామమైన వంకాయలపాడు, ఆయన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కారంచేడు మండలంలోని దగ్గుబాడు పాఠశాలలో, రావి పద్మావతి పని చేస్తున్న కారంచేడు పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.


బి శ్రీనివాసరెడ్డి


రావి పద్మావతి


గోకులం షెడ్డు ప్రారంభిస్తున్న మైనేని మురళీకృష్ణ

మినీ గోకుల షెడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని మైనేని శివయ్య మినీ గోకుల షెడ్డును తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పాడి రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని అన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీ గోకులం పేరిట షెడ్డు నియమించే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, ఎంపిడిఒ నరసింహారావు, ఎపిఒ జై లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బి మల్లికార్జునరావు, దూళిపూడి కృష్ణ, శివయ్య, ఎన్ఆర్ఇజిఎస్ కిషన్ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధితో పేదలకు భరోసా


సిఎం సహాయనిధి అందజేసిన మంత్రి రవి కుమార్

ప్రజాశక్తి - బల్లికురవ

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రజా వేదిక సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా రూ.కోటి విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గంలో రూ.2కోట్లకుపైగా నియోజకవర్గంలో చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 123మంది లబ్ది పొందినట్లు పేర్కొన్నారు.

పంగులూరు : కంటి పొర తీయించుకున్న పంగులూరుకు చెందిన మెట్లెల నాగలక్ష్మికి మంజూరైన రూ.8,388 చెక్కును ఆయన అందజేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం అందజేశారు. తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు సహకారంతో హాస్పటల్ బిల్లుని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు.

వేమూరు : చుండూరు మండలం వలివేరు గ్రామానికి చెందిన దాసరి లలిత కుమారి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆమె చికిత్స కోసమైన ఖర్చును శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ముఖ్య మంత్రి సహాయ నిధికి సిఫార్సు చేశారు. సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.28,500 చెక్కులను బాధితురాలి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సోమవారం అందజేశారు.

వాలంటీర్లకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామ, వార్డు వాలంటీర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరు తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిఐటియు ఆధ్వ ర్యంలో కలెక్టరు జెవి మురళికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నిర్వహిం చిన ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణి లాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అన్నారు. వాలంటర్లకు సంబంధించి రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. జాబ్ చార్ట్ విడుదల చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే అందర్నీ విధులకు తీసుకొని రూ.10వేలు వేతనం పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏరు దాటక ముందు ఏటి మల్లన్న ఏరు దాటిన తర్వాత



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వాలంటీర్లు

బోడి మల్లన్న అన్న చందంగా ఉందన్నారు. హామీ నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె శరత్, వార్డు, వాలంటీర్ల జిల్లా కన్వీనర్ కోటేశ్వరి, కో కన్వీనర్లు అనూష, నసీమా, కిరణ్, రాజేష్, కళ్యాణి, శివనాగులు పాల్గొన్నారు.

గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయానికి చివరి కార్తీక సోమవారం సందర్భంగా వచ్చిన భక్తులకు గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓ. వాసుబాబు, ఐటిడిపి అధ్యక్షులు షేక్ కరిముల్లా, ముత్తంశెట్టి అశోక్, మౌలాలి అబ్దుల్లా, మేకల ఆదినారాయణ, సిద్దయ్య పాల్గొన్నారు.

కులగణన జరగాలి

ప్రజాశక్తి - బాపట్ల

జనగణనతో పాటు కులగణన జరపాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరు జెవి మురళికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌పి రాజు, మారం రవికుమార్, సురేష్ కుమార్, గోపీనాథ్ పాల్గొన్నారు.

నేడు మహాధర్నాను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-టంగుటూరు

కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లాకార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు కోరారు. మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ టంగుటూరు , జరుగుమల్లి మండలాల్లో సోమవారం కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బిజెపి విధానాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలన్నారు. నేషనల్ మానిటైజేషన్ విధానం రద్దు చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26,000 ఇవ్వాలన్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. కాంటాక్ట్స ,అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రైతులు పండించిన పంటలకు ఉత్పత్తి ఖర్చు, కుటుంబ శ్రమ విలువకు మరో 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ఇవ్వాలన్నారు. భవన నిర్మాణం, హమాలి , ఆటో రవాణా రంగంలోని అసంఘటితరం కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం అమలు చేయాలన్నారు. ఇపిఎఫ్ పెన్షను రూ. 9,000 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరు రాము, వేసుపోగు మోజస్ , తన్నీరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తరలించాలని వినతి

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని కె.అగ్రహారం వద్ద ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డును తరలించాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దారు, మున్సిపల్ కమిషనర్‌కు గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి ఆనుకొని మునిస్సిల్ డంపింగ్ యార్డు ఉండటం వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. దుర్వాసన వెదజల్లుతున్నట్లు తెలిపారు. చెత్తా చెదారాన్ని కాల్చడం వల్ల దట్టమైన పొగ గ్రామాన్ని చుట్టుముట్టుతున్నట్లు తెలిపారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. పొగ కారణంగా అనేక




మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఊపిరితిత్తులు, జలుబు దగ్గు, తలనొప్పి, చర్మ వ్యాధులతో హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల పొలాలలో పంటలు దెబ్బ తింటున్నట్లు తెలిపారు. కాలుష్యం కారణంగా పంట కూడా దిగుబడి తగ్గుతున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి అధికారులకు అనేక సార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డును తరలించాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు పల్లాపల్లి ఆంజనేయులు, తొట్టెంపూడి రామారావు, పల్లాపల్లి బంగారయ్య, యానం వెంకట సుబ్బారావు, గౌరబోయిన ఆంజనేయులు, పల్లాపల్లి రమణమ్మ, పల్లాపల్లి కష్ణ, దుర్గారావు తదితరులు ఉన్నారు.

పొగాకు సాగుకు రైతుల ఆసక్తి

- గతేడా దిగిట్టుబాటు ధరలు లభించడమే కారణం
- ఈ ఏడాది భారీగా పెరిగిన సాగు విస్తీర్ణం



సాగులో ఉన్న పొగాకు పంట

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశ్చిమ ప్రాంత రైతులు ప్రతి ఏడాది మిర్చి, పత్తి, కంది, వరి పంటలు సాగు చేస్తున్నారు. వాతారణ పరిస్థితులు అనుకూలించక పంట దిగుబడి తగ్గి నష్టపోతున్నారు. ఈ క్రమంలో గత రెండేళ్లుగా ఇతర ప్రాంతాల్లో పొగాకు సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో పాటు ఎక్కువ లాభాలు వస్తున్నాయి. దీంతో ఏడాది ఇక్కడి రైతులు కూడా పొగాకు సాగుకు ఆసక్తి చూపుతున్నారు. ఎక్కువ మంది పంట సాగు చేశారు.

యర్రగొండపాలెం వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల మండలాల్లో గతంలో 50 నుంచి 100 ఎకరాల్లో బర్లీ పొగాకు చేయడమే గగనంగా ఉండేది. పొగాకు గిట్టుబాటు ధరలు లభిస్తుండటంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో యర్రగొండపాలెం మండలంలో 754 హెక్టార్లలో పంట సాగు చేశారు. అదేవిధంగా పుల్లలచెరువు మండలంలో 448 హెక్టార్లు, త్రిపురాంతకం మండలంలో 480 హెక్టార్లు, పెద్దదోర్నాల మండలంలో 91 హెక్టార్ల పొగాకు పంట సాగు చేశారు. రబీ సీజన్‌లో యర్రగొండపాలెంలో నాలుగు హెక్టార్లు, పుల్లలచెరువులో పది హెక్టార్లు, త్రిపురాంతకంలో 20 హెక్టార్లు, పెద్దదోర్నాల మండలంలో 37 హెక్టార్లు కలిపి ఖరీఫ్, రబీ సీజన్ల మొత్తం 1,844 హెక్టార్లలో బర్లీ పొగాకు సాగు చేశారు.

ప్రతి యేటా నష్టపోతుండడంతో..

ప్రతి ఏటా వరి, మిర్చి, పత్తి సాగు చేసిన రైతులు అతివృష్టి, అనావృష్టి, తెగుళ్లు, కల్తీ పురుగు మందులు, విత్తనాల సమస్యతో నష్టాలు చవి చూస్తున్నారు. ఈ క్రమంలో పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండటంలో అందరూ అటు వైపు చూస్తున్నారు. పొగాకు పంట సాగుకు పెట్టుబడి కూడా తక్కువే. ఎకరాకు రూ. 40 వేల ఖర్చు అవుతుంది. పొగాకు అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. అంతేకాక ఈ ఏడాది పొగాకు ధర రికార్డు సాయిలో పలికింది. ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. కొన్ని చోట్ల 18 క్వింటాళ్లు దిగుబడి కూడా వస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో పొగాకు కొనుగోళ్లు జరిగాయి. కిలో పొగాకు సగటు ధర అత్యధికంగా రూ. 288 పలికింది. పరిమితికి మించి పొగాకు సాగు చేస్తే ఆ ప్రభావం ధరలపై పడుతుందనిబోర్డు అధికారులు సూచిస్తున్నారు. అయినప్పటికీ రైతులు పొగాకు సాగుపై మక్కువ చూపుతున్నారు.

అప్పులు తీరుతాయి

షేక్ అల్లాబక్షు, రైతు, యర్రగొండపాలెం



గతేడాది పత్తి, మిర్చి పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయారు. పెట్టుబడి కూడా రాలేదు. అప్పులుగా మిగిలాయి. ఈ ఏడాది తిరిగి పెట్టుబడులకు అప్పులు చేయాల్సి రావడం భారంగా మారింది. ఈ క్రమంలో ఖరీఫ్ సీజన్‌లో నాలుగు ఎకరాల్లో పొగాకు పంట సాగు చేశాను. తోట ఆశాజనకంగా ఉంది. పాత అప్పులు తీరుతాయన్న నమ్మకం కలిగింది.

మిర్చిపై నమ్మకం సన్నగిల్లింది..

రాత్లావత్ తిరుపతి నాయక్, రైతు, మూలమడుగు తాండా



గత ఏడాది లక్షలు పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగు చేశా. పంటకు నల్లి తాకిడికి వైరస్ సోకడంతో దిగుబడి తగ్గింది. ఎర్ర పురుగుతో పంట పూర్తిగా దెబ్బతింది. తీవ్రంగా నష్టపోయాం. ఈ ఏడాది కూడా అదే పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలో మూడు ఎకరాల్లో పొగాకు పంట సాగు చేశాను. ఎకరాలకు 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్న నమ్మకం ఉంది. ధరలు అశాజనకంగా ఉంటే మంచి లాభం వస్తుంది.



పూజలు నిర్వహిస్తున్న దామచర్ల సత్య

దామచర్ల సత్య ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-టంగుటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నర్సింగోలులోని లింగరూప శనీశ్వరాలయాలన్ని కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పైడిపాటి రామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు : మండలపరిధిలోని సంగమేశ్వర దేవాలయాన్ని ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సందర్శిం చారు. ఈ సందర్భంగా సత్యదేవుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు కర్ణా కోటిరెడ్డి, మండవ ప్రసాద్, మండవ మురళి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఆనందమోహన్

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -మద్దిపాడు

మద్దిపాడు బీసీహాస్టల్ విద్యార్థులకు సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ ఆనందమోహన్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. అనారోగ్య సమస్యలు ఇబ్బందులు పండుతున్న విద్యార్థులను ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కు రిఫర్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ బాలకోటయ్య, ఎఎన్ఎం సుభాషిణి, హెల్త్ అసిస్టెంట్ దర్యా, ఆశా వర్కర్ అక్కమ్మ, సురేష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కొండపి

కామ్రేడ్ ముప్పరాజు శేషయ్య 24వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పెరిదేపి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సిపిఎం నాయకులు కెజి.మస్తాన్, మల్లెల కొండయ్య తెలిపారు. ఈవైద్య శిబిరంలో కొండపిలోని శ్రీశివాని మల్టీ స్పెషాలిటీ క్లినిక్ వైద్యుడు డాక్టర్ ప్రత్యూష్ , ప్రజా వైద్యులు డాక్టర్ హరిబాబు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. పెరిదేపి పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

బియ్యం బస్తాలు అందజేత

ప్రజాశక్తి-పొన్నలూరు

కార్తీకమాసం సందర్భంగా శ్రీ సంగమేశ్వర దేవస్థానంలో అన్నదానం నిమిత్తం మండల పరిధిలోని రెడ్డిపాలెంకు చెందిన కొర్రపాటి కొండలరావు క్వింటా బియ్యం అందజేశారు. అదేవిధంగా మర్రిపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన కుర్రా మల్లికార్జున ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. జంగాలపల్లె గ్రామ వాస్తవ్యులు గోరంట్ల బ్రహ్మయ్య కుమార్తెలు భాను శ్రీ , భాగ్యశ్రీ 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.

కాలువతో పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రూ.కోట్ల నిధులు వెచ్చించి భూమి కొనుగోలు చేసి పేదలకు నివేశన స్థలాలు ఇచ్చారు. ఆ భూమిలో సాక్షాత్తు ఓ కళాశాల యాజమాన్యం పేదల గృహాల మధ్య అక్రమంగా కాలువ తవ్వి మట్టి తరలించుకున్నారు. దీంతో పేదల గృహ నిర్మాణాలకు ఆటంకంగా మారింది. గత వైసిపి పాలనలో పనిచేసిన యాజమాన్యం ప్రస్తుతం టిడిపిలో చేరి పార్టీని అడ్డం పెట్టుకొని ఇలాంటి వ్యవహారాలకు పూనుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. భట్టిప్రోలులో వైసిపి పాలనలో 30ఎకరాలకుపైగా భూమిని కొనుగోలు చేసి పేదలకు నివేసిన పట్టాలు ఇచ్చారు. ఆ భూమిలో మూడు లేఔట్లు వేశారు. ఈ స్థలాల మధ్య కుండా పక్కనే ఉన్న కెఎస్‌కె బాలికల జూనియర్ కళాశాల యాజమాన్యంకు చెందిన కొంత భూమికి మురుగు కాలువ ఉందనే దృక్పథంతో నివాస గృహాలని కూడా చూడకుండా గృహాలు పక్కనే సుమారు నాలుగు నుండి ఐదు అడుగుల లోతున కాల్వ త్రవ్వి ఆ మట్టిని కళాశాలకు వినియోగించుకున్నారు. గత మే నెలలో జరిగిన ఈ ఘటనతో అప్పట్లో రెవిన్యూ అధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాన్ని అడ్డుకున్నారు. ఆ సమయంలో గృహాల మధ్య ఏవిధంగా కాలువ తీస్తారని, దానిని తక్షణమే పూడ్చివేయాలని ఆదేశించారు. లేకుంటే చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని అప్పటి తహశీల్దారు మునిలక్ష్మి హెచ్చరించారు. తాత్కాలికంగా మట్టి కాలువలో పోసి చూపించారు. కానీ వందల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టి తరలించారు. కాలువలో నాలుగు ట్రక్కులు మట్టి ఏ మూలకు సరిపోలేదు.


గృహ నిర్మాణానికి అడ్డుగా ఉన్న కాలువ నీరు

ప్రస్తుతం ఈ మట్టిని త్రవ్విన కాలువ వర్షాలకు అంచులు విరిగిపోయి ఇళ్లను ఆనుకుని ఉంది. మట్టి త్రవ్విన సమయంలో రెండు మీటర్లుగా ఉన్న కాలువ వర్షాలకు విరిగిపోవడంతో నాలుగు మీటర్లు వెడల్పుగా మారిపోయింది. మొదటి లే అవుట్ నుండి రెండు, మూడు లేఔట్లకు వెళ్లే రహదారి మధ్యలో తవ్విన కాలువతో లబ్ధిదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ మురుగు కాలువ దాటి రెండు లేఔట్లకు వెళ్లడానికి మార్గం లేదు. ఇప్పటివరకు అధిక వర్షాలు కారణంగా ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం లేని లబ్ధిదారులకు ప్రస్తుతం వర్షాలు లేకపోవడం, కాలనీలో నీరు బయటికి వెళ్లిపోవడంతో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలని భావిస్తున్నప్పటికీ మురుగు కాలువ దాటి నిర్మాణ సామాగ్రి ఏ విధంగా తరలించాలో అర్థం కావడంలేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాపతినిధులు దృష్టి సారించి కాలనీ మధ్యగుండా తీసిన మురుగు కాలువలో పూడ్చివేసి, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుచున్నారు.


వెల్లటూరు ఛానల్ అక్విడెక్ట్ పరిశీలిస్తున్న అధికారులు

సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు నుండి సాగునీరు సరఫరా అయ్యే వెల్లటూరు ఛానల్ బిఎం డ్రెయిన్‌పై ఉన్న అక్విడెక్ట్ దెబ్బతిన్న ప్రాంతంలో రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నామని నీటిపారుదల శాఖ ఎస్ఇ టి వెంకటరత్నం తెలిపారు. ఆదివారం సాయంత్రం డ్రైన్‌లోకి విరిగిపోయిన అక్విడాట్‌ను సోమవారం ఆయన నీటిపారుదల, మురుగు పారుదల శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. 110ఏళ్ల బ్రిటిష్ పాలకులు నిర్మించిన ఈ అక్విడాటుకు పగుళ్లు ఏర్పడడంతో సాగునీటి కాలువ నీటి ఉధృతి కారణంగా విరిగి పడిపోయిందని అన్నారు. ఈ ఛానల్ పరిధిలో దిగువ ప్రాంతంలోని వరి పంటకు సాగునీరు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నిపుణుల సలహాలు తీసుకుని తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ అక్విడెక్ట్ క్రింద ఎనిమిది ఖానాలు ఉన్నాయని, వాటిలో మూడు ఖానాలపై స్లాబు పూర్తిగా విరిగి పడిపోయినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయంగా సింథటిక్ తూములు ఏర్పాటు చేసి ఇరువైపులా సిమెంట్ గోడలు నిర్మించి సాగునీటిని తూముల ద్వారా మళ్ళించే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి మురళీకృష్ణ, డ్రైనేజీ డిప్యూటీ ఇంజనీర్ వీరయ్య, నరేంద్ర, నీటిపారుదల శాఖ డిఈ దీన దయాళ్, ఏఈలు సువర్చల, రవిబాబు, రాంబాబు, లస్కర్ శేఖర్ ఉన్నారు.

జోనల్ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - బాపట్ల

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల జోనల్ స్థాయిలో గుంటూరు పరీక్ష భవన్లో నిర్వహించిన వివిధ పోటీల్లో జిల్లా విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకున్నారని సైన్స్ జిల్లా అధికారి మహమ్మద్ సాదిక్ సోమవారం తెలిపారు. వక్తృత్వ పోటీల్లో కొల్లూరు విద్యార్థి ఐ తేజస్వంత్, భట్టిప్రోలు మండలం సూరేపల్లి విద్యార్థి ఎస్ నవ్య ప్రథమ, క్విజ్ పోటీల్లో చీరాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి పీవీఎన్ఎస్ సంతోష్ ప్రథమ, ఈపురుపాలెం విద్యార్థి జి వేదశ్రీ ద్వితీయ, డిబేట్లో అద్దంకి విద్యార్థి పి లక్ష్మీదేవి, ఎం సాయి సమీరా ప్రథమ, చీరాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎ అభిషేక్, కె రోహిత్ బాబు ద్వితీయ, వ్యాసరచనలో కొల్లూరు విద్యార్థి ఎస్ సాయి నాగసూర్య ప్రథమ, షేక్ జహురా ద్వితీయ, దేశభక్తి గీతాలాపనలో చీరాల విద్యార్థి మహమ్మద్ అఫిన్ ప్రథమ, కె మనస్విని ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు గుంటూరు జిల్లా జెడిఇ లింగేశ్వరరెడ్డి, డిఇఒ సివి రేణుక, ఉమ్మడి గుంటూరు జిల్లా పరీక్షా మండలి కార్యదర్శి తిరుమలేష్, ఎండి ఖాసీం జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. విజేతలను బాపట్ల డిఇఒ ఎస్ పురుషోత్తం అభినందించారు.

పట్టభద్రుల ఓటర్లు నమోదు

ప్రజాశక్తి - వేమూరు

కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు మండలంలో 1569 మంది ఓటు హక్కుకు అర్హులైనట్లు తహశీల్దారు సుశీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు కొరకు ధరకాస్తు చేసుకున్న వారిలో 250మంది వివిధ కారణాలతో తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులై ఉండి ఓటు హక్కు పొందకపోతే డిసెంబర్ 9వరకు ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా అప్లికేషన్ పెట్టుకుంటే పరిశీలించి ఓటుకు హక్కు కల్పిస్తామని తెలిపారు.

నేడు చెరువు పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు సందర్భంగా నేడు బలుసులపాలెం, అమ్మిరెడ్డిపాలెంలో అమృత్ సరోవర్ పథకం కింద అభివృద్ధి పరిచిన చెరువును కలెక్టర్ త్వరలో పరిశీలించనున్నట్లు సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి తెలిపారు.

ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపొద్దు..

ప్రజాశక్తి - చీరాల

హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించటం చట్టరీత్యా నేరమని డిఎస్‌పి ఎండి మోయిన్ అన్నారు. ఎయిడ్స్ బాధితులకు హక్కులు ఉన్నయని అన్నారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం అందించే వైద్య సేవలు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు చూడాలని పేర్కొన్నారు. ఎయిడ్స్ నిర్మూలన సమీకృత వ్యూహం (దిషా) హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, టిఐ మహిళా మండలి ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ కుటుంబాలకు చెందిన బాలలను పాఠశాలలు, కళాశాలలో ఉమ్మడి కుటుంబాల్లో వారి పట్ల వివక్షత చూపించడం నేరమని చెప్పారు. బాలల హక్కులు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. హెల్ప్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణకు రూపొందించిన 2017 చట్టంపై క్షేత్రస్థాయిలో అవగాహన కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేసినప్పుడే ప్రయోజనం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సిఐ వైవి రమణయ్య, ఎస్ఐ సురేష్, రమేష్, వెంకట్రావు, రైటర్ సుబ్బారావు, పోలీసు సిబ్బంది, చీరాల మహిళా మండలి ప్రోగ్రాం మేనేజర్ కె వెంకట్రావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హెల్ప్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్

వికలాంగులకు ఎమ్మెల్సీ ఇస్తానన్న హామీ నెరవేర్చాలి

ప్రజాశక్తి - బాపట్ల

ముఖ్యమంత్రి చంద్రబాబు గత మూడేళ్ల క్రితం దివ్యాంగులకు ఎమ్మెల్సీ ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలా జోజి బాబు కోరారు. ప్రపంచ దివ్యంగుల వారోత్సవాల ప్రారంభం సందర్భంగా భావపురి దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు గోగన ఆదిశేషు ఆధ్వర్యంలో పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన సభకు జ్యోతిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు శారీరక వైకల్యం తప్ప మానసిక వికలాంగులు కాదన్నారు. వికలాంగ మహిళలకు ప్రత్యేక పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి రుణ సదుపాయం కల్పించాలని కోరారు. దివ్యాంగుల మహిళా అధ్యక్షురాలు కొల్లి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అంధ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగస్తులు దివ్యాంగులకు కోరుకున్న చోట ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. ఉద్యోగాలు చేస్తున్న దివ్యాంగుల అలవెన్స్ రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచాలని అన్నారు. బావపురి దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ దివ్యాంగులకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు విడుదల చేయాలని కోరారు. దివ్యాంగులకు రూ.5లక్షలు ఉచితంగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పిట్ల సేవా సంస్థ అధ్యక్షులు పిట్ల శ్రీనివాసరెడ్డి, నందమూరి శ్రీనివాసరావు, కంది వెంకటరెడ్డి, లైబ్రేరియన్ శివాజీ గణేషన్ పాల్గొన్నారు.


లైబ్రేరియన్ శివాజీని సన్మానిస్తున్న నిర్వాహకులు

వంతెనను ఢీ కొన్న బైకు..యువకుడు మృతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఎస్ఎఫ్ఎస్ పాఠశాల వద్ద జరిగిన ప్రమాదంలో గణపవరం గ్రామానికి చెందిన జంపని ప్రసాద్ (38) అక్కడికక్కడే మృతి చెందాడు. గత అర్ధరాత్రి చీరాల నుండి పర్చూరు వెళుతూ నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద డైవర్షన్ బోర్డులను గమనించకుండ నేరుగా ద్విచక్రవాహనం బ్రిడ్జిలోకి దూసుకు వెళ్ళింది. అతని తల కాంక్రీట్ గోడలకు బలంగా ఢీ కొనడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. ఉదయాన్నే బ్రిడ్జి వద్ద మృతదేహం పడి ఉండటాన్ని గమనించిన కొందరు పాదచారులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ మాల్యాద్రి బ్రిడ్జిలో పడి ఉన్న మృతదేహాన్ని సిబ్బంది సహాయంతో బయటికి తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతుడికి భార్య, 11, 8 సంవత్సరాల వయసు ఉన్న ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఇతను చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీగా పనిచేస్తూ ప్రతి రోజు చీరాల వెళ్ళి వస్తూ ఉంటాడు. ఆదివారం కూడ చీరాల వెళ్ళి తిరుగు ప్రయాణంలో పర్చూరుకు వస్తుండగా రాత్రి సమయంలో ఈదుర్ఘటన జరిగినట్లు బంధువులు తెలిపారు.


మృతిచెందిన యువకుడు

ఆట వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నాగులపాలెంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో ఆట వస్తువులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత, రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఉన్నత స్థితికి రావాలని, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ పి విశ్వరాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కొల్లా సుబ్బారావు, పోలిశెట్టి చంద్రం పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఏదుబాడులోని పేకాట శిబిరంపై ఎస్ఐ మాల్యాద్రి తన సిబ్బందితో రైడ్ చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.7,200 నగదు స్వాధీన చేసుకుని కేసు నమోదు చేశారు.

మద్యం అమ్ముతున్న వారిపై కేసు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న నలుగురు వ్యక్తులపై తహశీల్దారు మేక శ్రీనివాసరావు సోమవారం బైండోవరు కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ దివాకర్ రెడ్ రౌతు గ్రామాల్లో దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి మండల మేజిస్ట్రేట్, తహశీల్దారు ఎదుట హాజరుపర్చినట్లు తెలిపారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని కైతేపల్లికి చెందిన మేరుగ రవిబాబు(24) ఇల్లు కట్టి అప్పులు పాలు అవటంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురై గడ్డి మందు తాగటంతో స్థానికులు గమనించి గుంటూరు జిజిహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. సీఐ మల్లిఖార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, కొడుకు ఉన్నారు.

హనుమంతరావుకు సన్మానం

ప్రజాశక్తి - నిజాంపట్నం

నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నియమితులైన కొల్లూరి హనుమంతరావును జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెయిన్ బజార్లో కొనికి వెంకట్రావుకు చెందిన బార్బర్ షాపును ప్రారంభించారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని కొత్తపేట నివాసి, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ తండ్రి అద్దంకిలో పేరొందిన మీరా కిళ్లి బంకు యజమాని షేక్ మీరాసాహెబ్ (85) సోమవారం మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యుల అంగీకారంతో పెద్దకాకాని శంకర్ నేత్రాలయ డాక్టర్ శాందీప్ బృందం కార్నియా సేకరించారు.

బాలికల పట్ల వివక్ష చూపితే కఠిన చర్యలు


మాట్లాడుతున్న పర్చూరు సిడిపిఒ జి సుభద్ర


బాపట్లలో బాలికా వివక్షకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వెలుగు కార్యలంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతరేకంగా 'జాతీయ ప్రచారం కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ జి సుభద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆడపిల్లలకు, మగపిల్లలకు పుట్టినప్పుడు నుంచి లింగ వివక్ష లేకుండా పెంచాలని సూచించారు. చదువులు, వివాహం, గౌరవించే విషయాల్లో వ్యత్యాసం వుండకూడదని అన్నారు. ఇపిఒఆర్‌డి సత్యనారాయణ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించాలని చెప్పారు. గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. ఎపిఎం రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 25నుంచి డిసెంబర్ 23వరకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. సిసిలు ప్రమీల, విజయకుమార్, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

పంగులూరు : మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా వెలుగు మహిళలు సోమవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక స్త్రీ శక్తి భవనం నుండి ర్యాలీ ప్రారంభమై ముప్పవరం రోడ్డు వరకు సాగింది. ఈ సందర్భంగా ఎపిఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నా యని అన్నారు. మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ అత్యాచారాలను ప్రజలంతా వ్యతిరేకించాలని అన్నారు. కమ్యూనిటీ కో ఆర్డినేటర్ చాట్ల సాల్మన్ మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుకొని జీవితాలను సరిదిద్దుకోవాలని చెప్పారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అడ్డుకోవాలని, అత్యాచారాలకు పాల్పడు తున్న దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళలను విద్యావం తులుగా తీర్చిదిద్ది, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిసిలు జి సురేష్, ఎం చంద్రశేఖర్, ఆఫీస్ అకౌంటెంట్ భాస్కరమ్మ, నూజిళ్ళపల్లి మాజీ సర్పంచ్ గొట్టిపాటి రత్నకుమారి, విఒఎలు గోగులమూడి నాగలక్ష్మి, మేక నాగమణి, బాచిన సుభాషిని, బాచిన మనోరంజని, పఠాన్ మస్తాన్ పర్వీన్, అడ్డగిరి నీలవేణి, బత్తుల అనిత, కంభంపాటి జానమ్మ, బి అంజలి కుమారి, కామంచి శివ పార్వతి, వనజ ఎస్తేరమ్మ, వేల్పుల పార్వతి, గుడిపాటి వెంకటరత్నం, ఎల్లంకి శారద, కందిమల్ల శైలజ పాల్గొన్నారు.

అద్దంకి : జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం నందు పొదుపు సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. లింగ వివక్ష, మహిళలు, పురుషుల మధ్య అసమానత, మహిళలపై జరిగే అత్యాచారాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాల్య వివాహాలు, బలవంతపు వివాహాలు, గృహ హింసలను వ్యతిరేకించడం, సమాన విద్య అందించడం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎపిఎం కోటేశ్వరరావు, విఒఎలు, సీసీలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్థానిక ఎంఇఒ కార్యాలయంలోని మీటింగ్ హాలులో జెండర్ వివక్షకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సభలో ఎంపిపి దావురి వెకటలలితా మల్లేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. భారతదేశం మాతృస్వామ్య దేశంగా ఉండేదని, కాలక్రమంలో పితృస్వామ్య వ్యవస్థలోకి మార్పు చెందుతూ నేడు మహిళల పట్ల చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. ఇది ప్రస్తుత సమాజానికి మంచిది కాదని అన్నారు. ప్రతి పురుషుడి విజయం వెనక ఒక మహిళ ఉంటుందనేది వాస్తవమనేది అందరికీ తెలుసని అన్నారు. బాల్య వివాహాలు చేయటం నేరమని అన్నారు. జెండర్ వివక్ష చూపడం నేరమనేది ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. 25 నుండి డిసెంబర్ 23వరకు జరిగే జాతీయ స్థాయి జెండర్ ప్రచారంలో అన్ని గ్రామాల్లో మహిళలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అవగాహన కల్పించాలని సూచించారు. ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకోటానికి ప్రభుత్వం అన్ని విధాల అవకాశం కల్పిస్తుందని చెప్పారు. సమైక్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, కోశాధికారి కట్టా జ్యోతి, ఎస్ఎన్ పిల్లి అశోక్, సీసీలు నరేంద్ర, హానూక్, రజిని, అకౌంటెంట్ శిరీష పాల్గొన్నారు.

బాపట్ల : మహిళల పట్ల చిన్న చూపు చూడటం మంచి పద్ధతి కాదని ఎంపిడిఒ బి బాబురావు అన్నారు. జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంలో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన బాబురావు మాట్లాడారు. ప్రతి పురుషుడి విజయం వెనక ఒక మహిళ ఉంటుందనే వాస్తవం అందరికీ తెలిసిందేనన్నారు. ఎంఈఓ ఎస్ నిరంజన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి జ్యోతి, ఎఒ ఎం లావణ్య, వెలుగు ఎపిఎం డి సురేష్, సిసిలు సుమలత, రత్నరాజు, ప్రకాష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : స్థానిక స్త్రీ శక్తి భవనంలో జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా నిర్వహించిన సభలో ఎంపిడిఒ నర్రా నాగలక్ష్మి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా మెలగాలని అన్నారు. ఎదుటి వ్యక్తిని గౌరవించాలని చెప్పారు. స్త్రీలు పట్ల గౌరవంతో, రక్షణగా ఉండాలని అన్నారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మండల కార్యాలయం వద్ద మానవ హారం నిర్మించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎపిఎం డి మస్తాన్, సీసీలు శేషగిరిరావు, గాంధీ, శేషావతరం, ఆనంద్, నాగలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భట్టిప్రోలు ఎంపిపి లలితకుమారి


పంగులూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వెలుగు మహిళలు


నిర్మాణంలో ఉన్న ఆలయం

అన్ని హంగులతో రేణుకమ్మ దేవర ఆలయ నిర్మాణం

ప్రజాశక్తి - పంగులూరు

మండల కేంద్రమైన పంగులూరులో రేణుకమ్మ తల్లి దేవాలయ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. రాయని వారి వంశ దేవర రేణుకమ్మ తల్లి దేవాలయ నిర్మాణాన్ని 'మదమంచి' గోత్రికులు సుమారు 4నెలల క్రితం పనులు ప్రారంభించారు. రూ.కోటి వ్యయంతో నిర్మించ తలపెట్టిన దేవాలయం 60శాతం పూర్తయినట్లు ట్రస్ట్ జనరల్ సెక్రటరీ రాయిని రామారావు తెలిపారు. దుద్దుకూరు, చందలూరు, పంగులూరు, జనకవరం, అమటివారిపాలెం, ఇడుపులపాడు, కారంచేడు, వింజనంపాడు గ్రామాలకు చెందిన రాయిని వంశస్థుల సహకారం ఉందని తెలిపారు. అన్ని రకాల హంగులతో దేవాలయాన్ని పటిష్టంగా నిర్మిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ రాయిని తిరుపతి రాయుడు, ప్రెసిడెంట్ రాయిని రామనాథం తెలిపారు.

పాఠశాల వంటగదికి ఫ్యాన్ బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడులోని ప్రాథమికోన్నత పాఠశాలకు ఆ గ్రామవాసి గోళ్ళమూడి భాస్కరరావు సోమవారం సీలింగ్ ఫ్యాన్ బహుకరించారు. వంట గదిలో ఈ ఫ్యాను ఏర్పాటు చేసేందుకు ఇచ్చినట్లు తెలిపారు. గతంలో వంటగది నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, పాఠశాలకు మెరక తోలకంకు తన వంతు సహకారం అందించినట్లు తెలిపారు. పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ కట్టా వెంకటరావు పాఠశాలకు ఇనుప ర్యాక్‌ను బహుకరించారు. హెచ్‌ఎం వడ్లమూడి వేణు బాబు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.


దొంగతనం జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న క్లూస్ టీం

కురప్పాలెంలో చోరీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గుల్లపల్లి పంచాయతీ కూరప్పాలెంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన బక్క బసవయ్య వారం రోజుల క్రితం తన కుమారు వద్దకు భార్యతో కలిసి వెళ్ళాడు. ఆదివారం తిరిగి స్వగ్రామానికి రాగా ఇంటి తాళాలు పగలగొట్టి బీరువా తెరిచి ఉండడంతో వెంటనే పోలీసులకు భార్యచే ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి బాపట్ల నుండి క్లూస్ టీం పిలిపించి కేసును దర్యాప్తు చేశారు. బంగారు గొలుసు, ఉంగరం, రూ.7వేల నగదు, చీరలు దొంగిలించబడినట్లు పిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

మూడో నెలలోనూ పించన్ తీసుకోవచ్చు

ప్రజాశక్తి - నిజాంపట్నం

అనివార్య కారణాల వలన రెండు నెలలు వరకు పింఛన్ తీసుకోలేని పెన్షన్ దారులు 3వ నెలలో పింఛన్ తీసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించిందని ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి తెలిపారు.


ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి


మాట్లాడుతున్న ఎన్‌ఎఫ్‌డిపి ఎం వాణిశ్రీ

ప్రకృతి సేద్యపు ఉత్పత్తులే ఆరోగ్యం

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక వెలుగు కార్యాలయంలో ఫుడ్ బాస్కెట్ కార్యాచరణపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి ఎన్‌ఎఫ్‌డిపి ఎం వాణిశ్రీ మాట్లాడుతూ ప్రకృతి విధానంలో సాగు చేసిన పంటలతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని, ఆరోగ్యకరమైన నిత్యవసర సరుకులైన పెసర, కందిపప్పు, బియ్యం, కారం, ప్రకృతి విధానంలో పండించిన ఉత్పత్తులను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. రాజగోపాల్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లోని సరుకులు కల్తీతో కూడుకొని ఉన్నాయని అన్నారు. ఆ సరుకులు వాడి హాస్పిటల్స్ కు రూ.లక్షలు ఖర్చు చేసి మరింత పేదరికంలో పడి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను వాడి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ప్రకృతి విధానంలో పండించిన సరుకులు తీసుకుంటూ అవసరమైన డబ్బులు గ్రామ సంఘాల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. వాటిని తిరిగి రెండు వాయిదాల్లో చెల్లించాలని తెలిపారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - పంగులూరు

తూర్పు కొప్పెరపాడులోని సర్వే నెంబరు 125-1లో తనకున్న రెండు ఎకరాల భూమిని సర్వే చేసి, తన భూమిని నాగార్జునసాగర్ పంట కాలువలో చూపిస్తూ పంట కాలువను పూడ్చి సాగు చేసుకోమని తూర్పు కొప్పెరపాడు గ్రామ సర్వేయార్ చెబుతున్నాడని, పంట కాలవను ఆక్రమించుకొని సాగు చేసుకోవటం తనకు ఇష్టం లేదని, తనను ప్రభుత్వ భూమి ఆక్రమించుకోమని సలహా ఇవ్వటం, ఆక్రమించుకోవడంలో ఇబ్బందేమీ లేదని తనకు భరోసా ఇవ్వటం తనను ఇబ్బందికి గురిచేసిందని కొప్పెరపాడు మహిళా రైతు కొర్రపాటి భూలక్ష్మి తహాశీల్దారు పి సింగారావుకు పిర్యాదు చేశారు. మరోసారి సక్రమంగా సర్వే చేసి తన భూమి తనకు కొలిచి, తన 2ఎకరాల భూమిని తనకు స్వాధీనం చేయాలని ప్రజా పిర్యాదుల్లో కోరారు. నాగార్జునసాగర్ పంట కాలువను ఆక్రమించుకోమని సలహా ఇవ్వటం సరైనది కాదని పేర్కొన్నారు. దీనిపై బాధ్యులతో మాట్లాడి, న్యాయం జరిగేటట్లు చేస్తానని తహాశీల్దారు సింగారావు ఆమెకు హామీ ఇచ్చారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 15అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఇందులో ప్రజా సమస్యలపై 7 అర్జీలు, డిజిటల్ సైన్‌కు సంబంధించి రెండు అర్జీలు రాగా వాటిని వెంటనే పరిష్కరించారు. రీ సర్వే కొలతలకు సంబంధించి నాలుగు అర్జీలు, డేట్ అఫ్ బర్త్ రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు.


తహాశీల్దారు సింగారావుకు అర్జీ ఇస్తున్న కొర్రపాటి భూలక్ష్మి

నాగవరపమ్మ ఆలయంలో స్టీల్ రైలింగ్ ఏర్పాటు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రావూరుపేట శివారులో వేంచేసి ఉన్న కనక నాగవరపమ్మ ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టుకు చుట్టూ స్టీల్ రైలింగ్ ఏర్పాటు చేశారు. బిబిహెచ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. పింజల పరమేశ్వరరావు రూ.50వేలు, వేళ్ళ వెంకట శివరామకృష్ణ ప్రసాద్ ధర్మపత్ని షీలా రాణి రూ.25వేలు, ఆమంచి వెంకటస్వామి ధర్మపత్ని వెంకటేశ్వరమ్మ రూ.7500, పిచ్చుక మహా లక్ష్మయ్య, రాజరాజేశ్వరి రూ.5వేలు మొత్తం రూ.82,500తో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఏ భానుమూర్తి, మాజీ ధర్మకర్త బండ్ల బాబు, ఆలయ ఇఒ పి శ్రీనివాసరావు, జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్మా రాహుల్జి, కార్యదర్శి యరాసు అరుణబాబు, ఆలయ సిద్ధాంతి దోగుపర్తి కోట సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బుసం శ్రీనివాసరావు, చల్లా విజయ్, నాసిక జగన్, యారాసు గణపతి, యారాసు రవీంద్రబాబు, దేవన శివకుమార్, దేవన గంగాధర్ పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..

కలెక్టర్ వెంకట మురళి



కలెక్టర్‌కు సమస్య వివరిస్తున్న అర్జీదారు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా మా సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ కు విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిని తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. పీజీఆర్ఎస్ కు వచ్చే అర్జీలు పునరావతం కాకుండా అధికారులు నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు బాధ్యతతో పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. పురోగతిలో బాపట్ల జిల్లా వెనుకకు వెళ్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు.

ఆరుగురు ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసు

గృహాల జియో ట్యాగింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ హెచ్చరించారు. జియో ట్యాగింగ్ పై నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. జియో ట్యాగింగ్ ప్రక్రియలో అత్యంత వెనుక బాటలో ఉన్న ఆరుగురు ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించారు. రీసర్వే ఆయా గ్రామాలలో లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆన్ లైన్ ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో సర్వే నిర్వహించాలన్నారు. రీ సర్వేపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, తక్షణమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ అధికారులు సక్రమంగా స్పందించక పోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని, పదుల సంఖ్యలో పునరావతం అవుతున్నాయని చెప్పారు. ఆర్డీవోల పర్యవేక్షణ కొరవడిందన్నారు. రెవెన్యూశాఖ మంత్రి ఉన్న బాపట్ల జిల్లాలోనే నిర్లిప్తంగా ఉంటే సహించేది లేదన్నారు. అధికారులు బాధ్యతతో పనిచేయాలని హెచ్చరించారు. ప్రతిరోజూ లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని

ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగం పీఠికను ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 26వ తేదీన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలో ప్రదర్శన ఉంటుందన్నారు. తదుపరి వేడుకలు జరుగుతాయని, జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వం తీసుకురావడానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. స్వాతంత్రం రాగానే మూడు సంవత్సరాల పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించడంతో రాజ్యాంగ అమల్లోకి వచ్చిందన్నారు. నాటి నుంచి వేడుకలు జరుపుకోవడం శుభ పరిణామన్నారు. ప్రజలలో జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభాగత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంతో ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. ప్రజలలో జాతీయ భావం పెరగాలన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశ రాజ్యాంగ ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ప్రజల హక్కుల పరిరక్షించడం, శుభిక్షంగా జీవించే అవకాశాలను మన రాజ్యాంగం కల్పిస్తుందన్నారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

సైనికులకు సహకరించాలి

కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

దేశ సరిహద్దులలో ప్రాణాలకు తెగించి, దేశానికి ప్రజలకు అండగా నిలుస్తున్న సైనికులకు అన్ని విధాలుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సైనికుల సహాయార్థం నిధుల సేకరణలో భాగంగా రూపొందించిన స్టిక్కర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. దేశ సరిహద్దులు, ప్రకతి విపత్తులలో ప్రజలను రక్షించడానికి సైనికులు అందిస్తున్న సేవలు మరువలేనివని కలెక్టర్ చెప్పారు. వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలను, దేశ భద్రతను కాపాడుతున్నారన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు విడిచిన సైనిక కుటుంబాలకు మరియు ఉద్యోగ విరమణ చేసిన సైనికులకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు విడిచిన సైనికులకు డిసెంబర్ 7వ తేదీన ఆర్మీ ఫ్లాగ్ డే లో నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరణ జరుగుతుందన్నారు. ఇటీవల బాపట్ల జిల్లాకు చెందిన సైనికులకు నివాళులర్పిస్తామన్నారు. సైనిక కుటుంబాల సహాయార్థం నిధుల సేకరణ నిమిత్తం జిల్లా సైనిక సంక్షేమ శాఖ వారు రూపొందించిన రూ.2, రూ.5 విలువ గల ఆర్మ్‌డ్ ఫోర్స్ యంత్రాలు, చిహ్నాల స్టిక్కర్లను ఆయన విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ ఆ స్టిక్కర్లు కొనుగోలు చేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి గుణశీల ఇతర అధికారులు పాల్గొన్నారు.

హింస లేని సమాజం కోసం కృషి

బెతూన్ నర్సింగ్‌హోం వైద్యులు డాక్టర్ ఉదయిని



మాట్లాడుతున్న డాక్టర్ ఉదయిని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళలు చిన్నారులకు రక్షణ లేని పరిస్థితి సమాజంలో ఏర్పడిందని, ప్రతిక్షణం ఎక్కడో ఒకచోట అకృత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఈ దారుణాలను అరికట్టి హింస లేని సమాజం సాధన కోసం కృషి చేయాలని బెతూన్ నర్సింగ్ హెూమ్ వైద్యులు డాక్టర్ ఉదయిని పిలుపునిచ్చారు. ప్రపంచ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని శ్రీ హర్షిణి కాలేజిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో మహిళలపై హింస – మానవ హక్కుల ఉల్లంఘన అనే అంశంపై సోమవారం సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌కు ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉదయిని మాట్లాడుతూ సమాజంలో పెచ్చరిల్లుతున్న హింస, అఘాయిత్యాలు మహిళా సమానత్వానికి, సమాజాభ్యున్నతికి ఆటంకంగా మారుతున్నాయన్నారు. నిత్యం కుటుంబంలో, పని ప్రదేశంలో హింస, పబ్లిక్ స్థలాల్లో హింస, మహిళలకు ఏ ప్రదేశంలోనూ రక్షణ లేని స్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, వద్దులు, చిన్నారులు ఏ వయసు అనే తారతమ్యం లేకుండా అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. వీటి నుండి రక్షణ కల్పించాలని జరిగిన ఉద్యమాల ఫలితంగా అనేక చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు. దేశంలో పితృస్వామిక బావజాలం వేళ్లూనుకొని ఉందన్నారు. అదే హింస పెరగటానికి దారితీస్తుందని, పెరుగుతున్న హింసను తక్కువ చేసి చూపే విధంగా, ప్రతిఘటనను అణిచిపెట్టే విధంగా సమాజంలో కొనసాగుతుందన్నారు. 1999 నుండి ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 25న హింస వ్యతిరేక దినోత్సవం జరుగుతుందన్నారు. మహిళలకు ఉన్న హక్కులు చట్టాలను ప్రభుత్వాలు ప్రచారం చేయాలని, హింస, అకత్యాలపై శిక్షలు వేగవంతంగా, కఠినంగా ఉండాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు సంబంధించి సగటున రోజుకు 70 కేసులు నమోదు అవుతున్నాయన్నారు. ఈ నేరాలను అరికట్టడానికి, అవసరమైన చర్యలు గుర్తించడానికి న్యాయ నిపుణులతో, సామాజికవేత్తలతో ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజానాట్యమండలి సుజాత మహిళా గేయాలు ఆలపించారు. సెమినార్‌లో ఐద్వా నేతలు యస్.కె.నాగూర్‌బీ, బి.రాజ్యలక్ష్మీ, బి.గోవిందమ్మ, బి.పెద్ద గోవిందమ్మ, పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్



అర్జీదారుల సమస్యలు వింటున్న ఏఎస్పీ విఠలేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిషనల్ ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకొని వారి వ్రాతపూర్వక అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్దిష్ట గడువులోపు వాటిని పరిష్కరించి భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను అడిషనల్ ఎస్పి ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై మొత్తం 33 మంది అర్జీదారులు వారి సమస్యలను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటుగా పి.జీ.అర్.ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ - కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా



కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లోని వేతనాలు విడుదల చేయాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఒంగోలు నగర కార్పొరేషన్‌లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఐదు నెలల వేతనాలు విడుదల చేయాలని స్థానిక సంస్థలు పరిష్కరించాలని యూనియన్ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి యూనియన్ నగర కార్యదర్శి తేళ్ళ విజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు నగరం కార్పొరేషన్‌లో అవుట్‌సోర్సింగ్, ఆప్కాస్, పారిశుధ్యం, ఇంజనీరింగ్ క్లబ్ విద్యుత్ లైట్ వివిధ సెక్షన్ల పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలలు, రెండు నెలలు వేతనబకాయిలు ఉన్నాయన్నారు విధులు నిర్వహించి వేతనాలు మున్సిపల్ కార్మికులు అల్లాడుతున్నారన్నారు. కోవిడ్ పారిశుధ్య కార్మికులకు ఐదు నెలలు పూర్తికావస్తున్న నేటికీ వేతనాలు అందలేదని, ఆప్కాస్‌లో కార్మికులకు రెండు నెల్లు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2024 ఏప్రిల్ నెల మెడికల్ అలవెన్స్ అలాగే ఉందని, కార్మికులకు సమస్యలు పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారం చూపాలని లేకపోతే మెరుపు సమ్మెలోకి కార్మికులందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు యూనియన్ నగర గౌరవాధ్యక్షులు టి.మహేష్ మాట్లాడుతూ కార్మికులకు పిఎఫ్ రికార్డు ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పదే పదే చెబుతున్నా పట్టించుకోవట్లేదన్నారు. మేస్త్రీలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేకపోతే కార్మికులందరూ మేస్త్రి పోరాటానికి మద్దతుగా ఉంటారని తెలియజేశారు. ధర్నా అనంతరం స్థానిక సమస్యలపై కార్మికులు వెళ్లి కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కారానికి ఎం.హెచ్.ఓ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్యతో కమిటీ వేసి స్థానిక సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కె సామ్రాజ్యం, కె.శ్రీనివాసరావు యూనియన్ నగర అధ్యక్షులు జి నరసింహ, యు రత్నకుమారి, కె.వెంకటేశ్వర్లు, ఆర్.శ్రీనివాసరావు, యు బాబు, ఏ.రవి, దివ్య, వంశీ, భారతి, జేమ్స్, కె.ఆదినారాయణ, సి హెచ్ వెంకటేశ్వర్లు, ఎం.గోపి, మనోహర్ పాల్గొన్నారు.